# సంతృప్తే సంపద

కాకాని కమల

చక్కటి, చూడ ముచ్చటయిన బంగళా! ముందు అందమయిన చిన్న పూలతోట. మధ్య గార్డెన్‌లో పచ్చటి గడ్డి–పట్టు తివాసీలా మెరుస్తోంది.

ఆ లాన్‌లో పాపా, బాబూ చిన్న కుక్కపిల్ల 'రాజీ'తో కేరింతలు కొడుతూ ఆడుకుంటున్నారు. స్మాకింగ్ చేసిన ఫ్రాక్‌తో, కత్తిరించిన జుట్టుతో వున్న పాప అందంగా, ఆరోగ్యంగా వుంది. రెడీమేడ్ దుస్తుల్లో వున్న పదేళ్ళ బాబు కూడా అంతే అందంగా ఆరోగ్యంగా ఉండి ముద్దు లొలుకుతున్నాడు.

డ్రాయింగ్ రూమ్‌లో సోఫాలో కూర్చున్న నిర్మల పిల్లలకేసి చూసి తృప్తిగా గాలి పీల్చుకుంది.

తెల్లటి ఫారిన్ జార్జెట్ చీరలో పాలరాతి బొమ్మలా చూడ ముచ్చటగా వుంది నిర్మల. దుస్తులకి తగిన విధంగా మంచి ముత్యాల నగల సెట్ అలంకరించుకుంది. అజంతా స్టయిల్‌లో అందంగా చుట్టిన సిగకి ప్రక్కవాటుగా తెల్లటి జంట గులాబీలు!

ఖరీదయిన ఇల్లు, ఆఫీసరుగా పని చేస్తున్న భర్త, ముద్దులొలికే ఇద్దరు పిల్లలు.... దేనికీ కొరత లేని జీవితం నిర్మలది. అన్నింటిని మించి ప్రాణాధికంగా చూసుకునే భర్త! తన కాలికి ముల్లు దిగితే "అబ్బా...." అనే భర్త....! నిజమే! శ్రీనివాస్....! అతన్ని భర్తగా పొందిన తన జీవితం....

"అమ్మో....!" ఉలికిపాటుతో కెవ్వుమంది నిర్మల.

"ఏమిటోయ్.... ఈ మాత్రానికే?" వెనకగా వచ్చి భార్య కన్నులు మూసిన శ్రీనివాస్ కంగారుగా చేతులు తొలగించాడు.

"అదిసరే! మీరెప్పుడొచ్చినట్లు?" ఆనందంతో భర్త చేతులు పట్టుకుంది నిర్మల.

"నేను వచ్చి పది నిమిషాలు అయింది. తమరీలోకంలో వుంటేగా?" నిర్మల ప్రక్కనే సోఫాలో కూర్చుని, వంగి బూట్ లేస్ విప్పుకుంటూ కొంటెగా చూచాడు.

పదిరోజులముందు టూర్ వెళ్ళిన భర్త-తలవని తలంపుగా అట్లా ఎదుట నిలిచేసరికి నిర్మలలో ఆనందం కట్టలు తెంచుకుంది.

"బాగున్నావా నిమ్మీ?" ఆప్యాయంగా భార్యని పరామర్శించాడు శ్రీనివాస్.

"నాకేం? కాని మీరేమిటి? ఇంత నీరసంగా ఉన్నారు?"

"నాకు మాత్రం ఏం? నీ కళ్ళకి అలాగే కనిపిస్తాలే...." చిలిపిగా కన్ను గీటాడు శ్రీనివాస్.

"ఊ....అదేం కాదు. ఆ కళ్ళు చూడండి.... ఎంత నీరసంగా వున్నయో! కావాలంటే అద్దం తెస్తా...." అంటూ లేవబోయింది నిర్మల.

చెయ్యి పట్టుకుని ఆపేశాడు శ్రీనివాస్.

"అద్దమెందుకు నిమ్మీ! నీ చెక్కిలి...." తన బలిష్ఠమయిన చేతుల మధ్య భార్యని బంధించాడు అతను.

*

"ధణేల్...." మన్న శబ్దానికి, రెక్కలు



## నీళ్ళు

వంటింటిలోన నీళ్ళు నీళ్ళు!
మింటిలోన నీళ్ళు నీళ్ళు!
ఒంటిలోన కంటిలోన
జగమంతా నీళ్ళు నీళ్ళు!

పంపుల్లో కంపు నీళ్ళు
ప్రాణానికవి మంచి నీళ్ళు
ఎన్నెన్నో రుచుల నీళ్ళు
లెక్కలేని రంగు నీళ్ళు!

హొటల్లో నల్ల నీళ్ళు
పాల లాటి తెల్ల నీళ్ళు
వేడి నీళ్ళు తీపి నీళ్ళు
మంచు నీళ్ళు డబ్బు నీళ్ళు!

గుంటల్లో పసరు నీళ్ళు
ఊబిలాటి బురద నీళ్ళు
ఎల్లెడలా మురికి నీళ్ళు
జిడ్డు నీళ్ళు గడ్డు నీళ్ళు

మందుల్లో ఘాటు నీళ్ళు
ఎర్ర నీళ్ళు చేదు నీళ్ళు
సంద్రంలో ఉప్పు నీళ్ళు
వరదల్లో వగరు నీళ్ళు

వీటన్నిట గొప్ప నీళ్ళు
పేదదాని కంటి నీళ్ళు
కూలి వాని ఒంటి నీళ్ళు
పాడి పంట నింపు నీళ్ళు

—విమలారామం

చాచుకుని ఊహా లోకంలో విహరిస్తున్న నిర్మల వులికిపాటుతో వాస్తవంలోకి వచ్చి పడింది!

శబ్దం వినవచ్చిన దిక్కు విసుగ్గా తల తిప్పింది.

గూట్లో పాలగిన్నెని పిల్లి పడదోసిపోయింది! దాని వెంట తీవ్రంగా వీధి తలుపు తడుతున్న శబ్దం కూడా ఆమె చెవులకు సోకింది.

ఒక్క ఉదుటున పీటమీంచి లేచి వెళ్ళి వీధి తలుపు గడియ తీసింది నిర్మల.

తలుపు తోసుకుని చేతిలో ఫైల్సుతో విసురుగా లోపలికి వచ్చాడు శ్రీనివాస్! అతని కళ్ళు నిప్పులు కురిపిస్తున్నాయి.

"నీకేమయినా బుద్ధి వుందా లేదా? అరగంట పైగా తలుపు కొడుతుంటే వీధి వీధంతా తొంగి చూసింది గాని నీకు వినరాలేదా....?"

నిర్మల బిక్క చచ్చిపోయి భర్తకేసి చూసింది.

అతని చూపులు సూటిగా తాకేసరికి, వెంటనే తల దించుకుని చీర కొంగుకి వున్న చిరుగుని సవరిస్తూ వుండిపోయింది.

శ్రీనివాస్ దృష్టి చీర చిరుగుమీద పడింది!

"ఆ వున్న చిరుగుని అట్లా పెద్దది చెయ్యక పోతే, జాగ్రత్తగా సూదితో కుట్టుకోలేవూ? ఉన్న చీరల్ని శుభ్రంగా వాడుకోవటం తెలియదా? చీరలు కొనమని నన్ను వేధించడం మాత్రం తెలుసు...."

"...................."

"ఇవి తీసి లోపల జాగ్రత్త చెయ్యి. మళ్ళీ పిల్లలొస్తే చింపి తగలబెడతారు." ఫైల్సు విసురుగా మంచం మీద పడేసి అలసటగా పడక కుర్చీలో వాలాడు!

పాతకాలంనాటి కుర్చీ....'నేనింక నా బాధ్యత సక్రమంగా నిర్వహించలేను....' అన్నట్లు చిన్న శబ్దంతో బాధగా మూల్గింది.

నిర్మల నెమ్మదిగా కదిలి ఫైల్సుతీసి అల్మారాలో సర్దింది.

శ్రీనివాస్ భారంగా కణతలు నొక్కుకుంటూ భార్యని పిలిచాడు.

"చూడు....ఆ పై అరలో తలనొప్పి మాత్ర వుంది. ఇటిచ్చి కాస్త వేడిగా కాఫీ తీసుకురా...."

ఉలిక్కిపడింది నిర్మల.

"ఏమిటి? చెప్పింది వినబడలేదా?" విసుగ్గా నొసలు చిట్లించాడు శ్రీనివాస్. నిర్మల కంఠంలో వణుకు ప్రారంభమయింది.

"కాఫీకి పాలు....పాలు...."

"పాలు!?"

"పిల్లి... పిల్లి...."

పళ్ళు పటపటా కొరికాడు శ్రీనివాస్.

"పాలు పిల్లి తాగింది. అంతేగా? మరి నువ్వేం చేస్తున్నావ్? పిల్లి పాలు తాగుతుంటే వినోదం చూశావా? ఛా...ఛా ఆఫీసునుంచి అలసి కొంపకి వస్తే మంచి కాఫీ వుండదా....కాస్త రిలీఫ్ దొరకదా...." విసురుగా కుర్చీలోంచి లేచి చెప్పులు వేసుకున్నాడు.

ఆటలకి వెళ్ళిన పిల్లలిద్దరూ తండ్రికి గుమ్మంలోనే ఎదురొచ్చారు.

"నాన్నా....నాన్నా...." సంబరంగా దగ్గరికి రాబోయిన కొడుకుని అతి ప్రయత్నం మీద విడిపించుకున్నాడు శ్రీనివాస్.

పిల్లల ఒంటినిండా దుమ్ము నిండి బట్టలు మురికిగా వున్నాయి.

శ్రీనివాస్ కళ్ళు తీక్ష్ణంగా భార్యవైపు తిరిగాయి.

"నువ్వు పగలంతా ఇంట్లో కూర్చుని ఏం చేస్తున్నట్లు? పిల్లల్ని కాస్త శుభ్రంగా వుంచలేవూ? నేను వచ్చేసరికి స్నానం అదీ ముగించుకుని నువ్వు శుభ్రంగా వుండలేవూ? ఇంత చిన్న విషయం తెలియదా నీకు? అంత తెమలని పను లేమున్నాయి? ఒక్కసారి ఆ ముఖం అద్దంలో చూసుకో. చెంపలనిండా మసి మరకలు. ఇల్లంతా దుమ్ముతో వుంటే నీకెలా తోస్తోంది? ఛా....ఛా" విసురుగా పిల్లల్ని తప్పించుకుని టీ బంకు వైపు వడి వడిగా సాగిపోయాడు శ్రీనివాస్.

ఉక్రోషంతో నిర్మల కళ్ళ నుంచి జలజలా కన్నీళ్ళు రాలాయి.

తెల్లటి జార్జట్ చీర.... ముత్యాల నగలతో పాలరాతి బొమ్మ లాంటి నిర్మల!

"ఇంకా వేరే అద్ద మెందుకోయ్ ... నీ చెక్కిళ్ళే.." అని చెబుతున్న ఆఫీసర్ శ్రీనివాస్.

నిర్మల అంతరాత్మ హేళనగా వెక్కిరించింది.

కలలకి-వాస్తవానికి ఎంత తేడా?

"అయ్యో భగవంతుడా!?...." నెత్తిన చెయ్యి పెట్టుకుని నిస్పృహగా నేల మీద కుప్పలా కూలబడింది వివేకం లేని నిర్మల! "సంతృప్తే సంపద" అని తెలియని వెర్రి బాగుల నిర్మల....■